ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కాకినాడ
జిల్లా వార్తలు
శనివారం 8 మార్చి 2025 | 5



రంజాన్ వేళలు		
	ఇఫ్తార్ (శని)	సా.6.20
	సహరి (ఆది)	ఉ.4.55

ఆనందం నిండుగా.. మహిళల పండగ

కాకినాడ కలెక్టరేట్/ కార్పొరేషన్, మార్చి7(ఆంధ్రజ్యోతి) : మహిళా ఉద్యోగులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకుని రావొచ్చని కలెక్టర్ షాన్‌మోహన్ భరోసాఇచ్చారు. కాకినాడ కలెక్టరేట్ వీజీఆర్ఎస్ హాల్‌లో ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 200కి పైగా వివిధ శాఖల ఉద్యోగులు వేడుకలను విజయవంతం చేశారు. ఐసీడీఎస్, పోలీస్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఐసీడీఎస్ పీడీ కె.విజయకుమారి ఆధ్వర్యంలో నాగమల్లితోట జంక్షన్ నుంచి భానుగుడి వరకు నిర్వహించిన 2కె రన్‌ను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భావన, డీఆర్వో వెంకట్రావు, ఏపీ జేఏసీ జిల్లా సెక్రటరీ దుర్గాప్రసాద్, జిల్లా మహిళా విభాగం చైర్మన్ చల్లా సంధ్యారాణి, జనరల్ సెక్రటరీ శిరీష తదితరులు పాల్గొన్నారు.




బాల్య వివాహాలను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు.. కలెక్టరేట్‌లో కేక్ కట్ చేస్తున్న కమిషనర్ భావన చిత్రంలో కలెక్టర్ షాన్‌మోహన్

ఇంతి..తై!

వీళ్లు నేటి మహిళలు..
మాకు మేమే సాటి..
మాకు లేదు పోటీ
అంటున్నారు.. ఒకనాడు గడప దాటి బయటకు రాని మహిళను చూశాం.. మరి నేడు కష్టాలు రాని.. కన్నీళ్లు రాని.. ఏదైనా కాని..ఎదురీది రానీ.. ఓడిపోవొద్దు.. రాజీపడొద్దు.. నిద్రే నీకొద్దు.. నింగే నీ హద్దు.. గెలుపు పొందు వరకు అలుపు లేదు మనకు అంటూ ఒక్కో అడుగు వేసుకుంటూ విజయంవైపు దూసుకెళుతున్నారు.. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు.. మహిళలు మహరాణులు అంటూ కీర్తించబడుతున్నారు.. తూర్పుగోదావరి జిల్లాలోనే చూస్తే ఆమెలేని రంగం ఉందా.. నడిపించని సైన్యం ఉందా.. అటు రెవెన్యూ.. ఇటూ పోలీస్.. ఎక్కడ చూసినా ఎటు చూసినా ఆమెదే పైచేయి.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అటువంటి ఆదర్శమహిళలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

6



కల్తీ..పాలు!

పెరుగు తిన్నా... పాలు తాగినా.. అనారోగ్యం పాలే..



చిక్కదనం కోసం పాలలో కలిపేస్తున్నారిలా..



బెంజాయిక్ యాసిడ్ డబ్బా

తాగే పాలు కల్తీ.. వాడే బెల్లం కల్తీ.. తినే నెయ్యి కల్తీ.. చివరకు కూరలో వేసుకునే కారం.. పసుపూ కల్తీనే.. ఇలా ఒక్కటేంటి..ఎందెందు వెతికినా అందందే కల్తీ.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అనేక నకిలీ ఆహార పదార్థాల తయారీకి అడ్డాగా మారుతోంది.. గతంలో అనపర్తిలో నకిలీ టీపొడి వ్యవహారం సంచలనం సృష్టించగా.. ఆ తర్వాత తునిలో పశువుల ఎముకలతో తయారు చేసే కల్తీ నూనె బయటపడింది.. ఇప్పుడేమో కాకినాడలో జనం నిత్యం తాగే, తినే పాలు, పెరుగులోను భారీగా కల్తీ వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపారి ఏకంగా రసాయనాలను కలిపిస్తూ పట్టుబడ్డ వైనం అందరినీ నివ్వెరపోయేలా చేస్తోంది. అసలు బయట ఏం కొనాలో..ఏం తినాలో తెలియని పరిస్థితి దాపురించింది. ఆహార కల్తీ దందా తల్చు కుంటేనే ఒళ్లు జలదరిస్తోంది. - కాకినాడ/ఆంధ్రజ్యోతి

» పెరిగిపోతున్న ఆహారకల్తీ
» గతేడాది 444 కేసులు నమోదు
» కాకినాడలో కల్తీ పాలు,పెరుగు
» తాజాగా ఉండేలా రసాయనాలు
» బెంజాయిక్ యాసిడ్, స్ప్రే డ్రైయింగ్ పౌడర్ మిక్సింగ్
» ఉమ్మడి జిల్లాలో పాల దుకాణాలు
» జనం అనారోగ్యం పాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కల్తీ ఆహారం కలకలం రేపుతోంది. తినే ప్రతి పదార్థంలోనూ ఏదో ఒక మూల కల్తీ జాడ కనిపిస్తోంది. రోజూ ఏదోక చోట ఈ కల్తీ ఆహారపదార్థాల గుట్టు వెలుగులోకి వస్తోంది. శుక్రవారం కాకినాడ ప్రతాప్ నగర్ వినాయకుడి గుడి సమీపంలోని శ్రీ సాయి శ్రీనివాసా మిల్క్ పార్లర్‌లో కల్తీ పాల వ్యవహారం బయటపడడం సర్వత్రా కలకలం రేపుతోంది. నిత్యం జనం పాలు,పెరుగు బయటే కొనుగోలు చేస్తారు. కొందరు వ్యాపారులు స్వచ్ఛమైన ఆవుపాలు, గేదెపాలు అంటూ కల్తీ పాలను అంటగుతున్నారు. రోజుల తరబడి నిల్వ ఉండిపోయిన పాలకు వ్యాపారులు రకరకాల రసాయనాలు కలిపి జనానికి అంట గడుతున్నారు. వాస్తవానికి బెంజాయిక్ యాసిడ్‌ను పెర్‌ఫ్యూమ్‌లు, ఇతర సౌందర్య సాధనాలు, పండ్లు, జామ్‌లు, జెల్లీలు, ఐస్‌క్రీంలు ఎక్కువ రోజులు వాసనతోపాటు నిల్వ ఉండేందుకు వినియోగిస్తారు. అలాంటిది పాలు, పెరుగులో వినియోగించడంతో ఏస్థాయిలో కల్తీకి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర పట్టణాలు, నగరాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ స్వచ్ఛమైన పాల పేరుతో ఈ యాసిడ్‌లను యథేచ్ఛగా వినియోగించేస్తున్నారు. జనం కల్తీని పసిగట్టలేక కొనుగోలు చేస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడంతో పాల దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తాజా పాలు పేరుతో ఎక్కడికక్కడ ఈ వ్యాపారం ఉమ్మడి జిల్లాలో లక్షల్లో టర్నోవర్ జరుగుతోంది.

అడ్డూ..అదుపూ లేదంతే..

ఉమ్మడి జిల్లాలో కల్తీ ఆహారం విపరీతంగా పెరిగిపోతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కాకినాడ జిల్లా ఆహార కల్తీ నియంత్రణ అధికారులు 195 శాంపిల్స్ సేకరించారు. తూర్పుగోదావరి జిల్లాలో గడచిన ఏడాదిలో 139, కోనసీమ జిల్లాలో 110 శాంపిళ్లు సేకరించారు. ఇలా శాంపిళ్లు తీశారంటేనే ఆహార కల్తీ అనుమానం అన్నమాట. ఇలా ఎక్కడికక్కడ ఉమ్మడి జిల్లాల ఈ కల్తీ రకరకాల రూపంలో జనం ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. హోటళ్లు, రెస్టారెంట్లలోను ఇటీవల కల్తీ మరింత పెరిగిపోయింది. ఇటీవల కాకినాడలో సుబ్బయ్య హోటళ్లలోను ఈ తరహా ఘోరాలు బయటపడ్డాయి. మరో పక్క ఉమ్మడి జిల్లాలో ఫాస్ట్‌ఫుడ్ బిజినెస్ పెరిగింది. స్ప్రే డ్రైయింగ్ పౌడర్, టేస్టింగ్ సాల్ట్ విచ్చలవిడిగా వినియో గిస్తున్నారు. రకరకాల రసాయనాలను కలుపుతూ ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఆహార నియంత్రణ డివిజన్ అధికారి సుబ్బారావు ఈ దాడుల గురించి ప్రస్తావిస్తూ జనం ఆరోగ్యంతో కొందరు వ్యాపారులు ఆడుకుంటున్నారన్నారు.



బెంజాయిక్ యాసిడ్ వాడితే..

బెంజాయిక్ యాసిడ్ వాడకూడని వస్తువుల్లో వాడడం నేరం కింద లెక్కే. కానీ అడ్డగోలుగా జరిగిపోతున్నాయి. వాస్తవానికి పాలు, పెరుగులో ఇవి వాడడం వల్ల చర్మం, కళ్ల దురద, దగ్గు, నీరసం, శ్వాససంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ప్రధానంగా వయసు మీద పడినవారిపై మరింత ప్రభావం చూపుతాయి.

తినే.. ప్రతీది కలుషితమే..

తినే ప్రతి పదార్థం కలుషితమవుతోంది. చివరికి స్వచ్ఛమైన పాలను వదలడంలేదు. పాలు ఎక్కడ కొంటున్నాం.. అంత తాజాగా ఎలా ఉంటున్నాయి వంటి విషయాలను గమనించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తేడాలు గమనిస్తే వెంటనే ఆహార నియంత్రణ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఆహార పదార్థాలు నాసిరకం అని తేలితే జేసీ కోర్టులో జరిమానాలు విధిస్తారు. ఈ కేసుల్లో రూ.10 వేల నుంచి రూ.మూడు లక్షల వరకు జరిమానాలు విధించే అవకాశం ఉంది. **- శ్రీనివాసరావు, ఆహార నియంత్రణ జిల్లా అధికారి, కాకినాడ**

గతంలో కల్తీ కేసులు ఇలా..

- మూడేళ్ల కిందట అనపర్తి మండలం దుప్పలపూడిలోని భారీ నకిలీ టీ పొడి రాకెట్ బట్టబయలైంది. ఎర్రమట్టి, వాషింగ్ పౌడర్, జీడి పిక్కల తొక్కలు వినియోగించి వీటిని తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు.
- మూడున్నరేళ్ల కిందట తునిలో పశు కళేబరాలు, ఎముకల నుంచి నకిలీ నూనె తయారు చేస్తున్న ముఠా పట్టుకున్నారు.
- గొల్లప్రోలులో గతేడాది ఒక షాపులో కారం పరిశీలించి సురక్షితం కాదని తేల్చి విక్రయదారులుపై కేసు నమోదు చేశారు.
- పెద్దాపురంలో ఓ కంపెనీ గోలీసోడాలు నాసిరకంగా ఉండడంతో జరిమానా వేశారు.
- ఏలేశ్వరం, తాళ్లరేవులలో బెల్లం తయారీలో సల్ఫర్ కలపడంపై కేసులు పెట్టి జేసీ కోర్టులో జరిమానాలు విధించారు.
- అన్నవరంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతగా లేకపోవడం, ఓ హోటల్‌లో చికెన్ వింగ్స్ తయారీలో ఫుడ్ కలర్ వినియోగం గుర్తించారు. తుని, తేటగుంటలలో కూడా రంగులు కలిపిన చికెన్ విక్రయించడంపై కేసులు నమోదు చేశారు.
- రౌతులపూడి మండలం, తాళ్లరేవు మండలంలో తాగునీటి కలుషితంపై వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు చేసి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు జరిమానాలు విధించారు.
- కాకినాడ రూరల్ మండలం చీడిగలోని ద్వారకా అపార్ట్‌మెంట్స్‌లో కల్తీ పాలు విక్రయించిన విక్రయదారుడికి రూ.10 వేలు జరిమానా వేశారు. కాకినాడ ప్రతాప్‌నగర్, గాంధీనగర్ వెంకటేశ్వరస్వామి గుడి ఎదు రుగా ఉన్న అన్నపూర్ణ మిల్క్స్‌పై దాడిచేసి పాలు, పెరుగులో రసాయనాలు కలుపుతున్నట్టు గుర్తించి జరిమానాలు వేశారు.
- కాకినాడలో సత్తిబాబు కోడిపలావ్‌లో ఆయిల్ కలిపిన నెయ్యి వినియోగం, రంగు కలిపిన చికెన్ పకోడి విక్రయించడంతో రూ.పది వేల జరిమానా విధించారు.



తయారైన తాజా పాలు

కాకినాడలో కల్తీ పాలను పట్టేశారు!

కాకినాడ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : కల్తీ పాలను తయారు చేస్తున్న ఓ మిల్క్ పార్లర్‌పై ఆహార నియంత్రణ అధికారులు శుక్రవారం దాడి చేశారు. కాకినాడ ప్రతాప్ నగర్ వినాయకుడి గుడి సమీపంలో ఉన్న శ్రీసాయి శ్రీనివాసా మిల్క్ పార్లర్‌లో కల్తీ పాలు విక్రయిస్తున్నారని ఆహార నియంత్రణ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో కాకినాడ డివిజన్ అధికారి సుబ్బారావు తనిఖీ చేశారు. అక్కడ పాలు, పెరుగు తాజాగా ఉండేందుకు రసాయనాలు కలుపుతున్నట్టుగా అనుమానిస్తూ శాంపిల్స్ సేకరించారు. పాలు తాజాగా, చిక్కగా ఉండేందుకు కలిపే బెంజాయిక్ యాసిడ్ డబ్బా సీజ్ చేశారు. మట్టి ముంతల్లో ఉంచిన పెరుగులో స్కిమ్డ్ మిల్క్ పౌడర్ కలిపి విక్రయిస్తున్నట్టుగా తెలిసి.. వాటిని సీజ్ చేశారు. శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతున్నట్టు ఆహార నియంత్రణ జిల్లా అధికారి శ్రీనివాస్ తెలిపారు.

జిల్లాలో పి-4 సమగ్ర సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

» నీటిని అక్రమంగా మోటార్ల ద్వారా తరలిస్తే కఠిన చర్యలు
» ల్యాండ్ కన్వర్షన్‌కు మీడియేటర్లను ఆశ్రయించవద్దు
» తమ లారీలనే పెట్టుకోవాలనే లారీ యూనియన్ ఒత్తిడి తగదు
» ఎన్టీఆర్‌బీచ్ అభివృద్ధికి రూ.3.5 కోట్ల నిధులు మంజూరు
» బీచ్‌లో ఎవరైనా చెత్తవేస్తే రూ.500 అపరాధ రుసుం
» విలేకర్ల సమావేశంలో పేర్కొన్న జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ),మార్చి7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పి-4 సమగ్ర సర్వే ప్రక్రియ పారదర్శక రీతిలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో విధాన గౌతమి సమావేశహాల్‌లో శనివారం నుంచి నిర్వహించనున్న పి-4 సర్వే, సాగునీటి ఎద్దడి నుంచి రబీ పంటలను కాపాడడం, లాండ్ కన్వర్షన్ తదితర అంశాలపై మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేట్ ప్రజల పార్టిసిపేషన్ (పి-4) విధానం చేపట్టిందన్నారు. ఇందుకు ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఉన్న సమాచారాన్ని మరింత సమగ్రపరిచేందుకు పి-4 సర్వేను నిర్వహిస్తోందన్నారు. ఇప్పటికే 10 జిల్లాల్లో ఈ సర్వే ప్రక్రియ జరుగుతుండగా, మిగిలిన జిల్లాల్లో ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం శనివారం నుంచి ఈ సర్వే జరుగుతోందన్నారు. కాకినాడ జిల్లాలో ఈ సర్వే ప్రక్రియను ఎంపీడీవోలు, సచివాలయం సిబ్బంది నిర్వహిస్తారన్నారు. డీఆర్వో మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తారన్నారు. మండల అధికారులకు ఇందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఆరు అంచెల అర్హతా ప్రామాణికాల కింద అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి సచివాలయ సిబ్బంది వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారన్నారు. దాదాపు 4నుంచి 5 లక్షల కుటుంబాల నుంచి సేకరించిన ఈ సర్వే ఆధారిత సమాచారాన్ని గ్రామ సభలో ప్రదర్శించి పారదర్శకమైన రీతిలో పేదలను గుర్తించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటి తెచ్చేందుకు ఏవిధమైన శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అవసరం, ఏవిధమైన ఆలంబనలు చేపట్టాలనే అంశాలపైనే పి-4సర్వే సమాచార సేకరణ ఉంటుందన్నారు. ఇక జిల్లాలో తాళ్లరేవు, పిఠాపురం మండలాల్లోని రబీ పంటలకు ఎదురౌతున్న నీటిఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను వివరించారు. ఈమండలాల్లో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఫిషరీస్ అధికారులను క్షేత్ర స్థాయిలో విస్తృతమైన తనిఖీలు నిర్వహించి అక్రమంగా నీరు తరలిస్తున్న మోటార్లను సీజ్ చేయాలన్నారు. అలాగే గోదావరి, ఏలేరు వ్యవ స్థల కింద గల నీటి వినియోగదారుల సంఘాలు తమ తమ గ్రామాల్లో వంతుల వారీ విధానం సక్రమంగా పాటించేలా చూడాలన్నారు. అక్రమంగా మోటార్లతో నీటిని మళ్లింపునకు పాల్పడే వారిపై క్రిమినల్ నేరంగా పరిగణించి కఠినచర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో రబీ పంటలను సజావుగా పూర్తి చేసుకునేందుకు రానున్న 20 రోజులపాటు రైతులు అందరూ పరస్పర సహకారంతో వంతుల వారీ విధానాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే జిల్లాలో రైతులెవరైనా సాగునీటికి సంబంధించి సమస్యలు ఎదుర్కొంటున్నా, నీటి అక్రమ తరలింపు జరుగుతున్నా లోకేషన్‌తోపాటు వివరాలను 7993332244 నెంబరుకు నేరుగా తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో భూముల మ్యుటేషన్లు, లాండ్ కన్వర్షన్ వంటి సేవల కోసం ప్రజలు బ్రోకర్లు, మీడియేటర్లను ఆశ్రయించి డబ్బులు పోగొట్టుకుంటున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ సేవల కోసం అందిన దరఖాస్తులపై 21 రోజుల నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం ఉంటుందన్నారు. బ్రోకర్ వ్యవస్థ నిర్మూలనకు తహశీల్దార్లు, ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కాకినాడలోని లారీ యజమానులు, పరిశ్రమల మధ్య సరకు రవాణా లావాదేవీలు, చార్జీల అంశాల్లో నెలకొన్న అవాంఛనీయ వివాదంపై మాట్లాడుతూ తాము చెప్పిన రేట్లకే తమ ద్వారానే సరుకు రవాణా జరుపుకోవాలని, బయటి లారీలను పెట్టుకుంటే అడ్డగిస్తామని లారీ యజమానులు పరిశ్రమలను నిర్బంధించడం సరికాదన్నారు. తమకు నచ్చిన సేవలను, నచ్చిన ధరలో వినియోగించుకోవడానికి పరిశ్రమలకు స్వేచ్ఛ ఉందన్నారు. అలాగే కాకినాడ ఎన్టీఆర్ బీచ్ ఫ్రంట్‌ను పునరుద్ధరించి, కౌడా ఆధ్వర్యంలో రూ.3.5 కోట్లతో మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి నిర్వహణ పర్యవేక్షణకు సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డులను నియమిస్తున్నామన్నారు. ఎవరైనా బీచ్‌లో చెత్తవేస్తే రూ.500 అపరాధ రుసుం చెల్లించాలన్నారు. కాకినాడ తీరం నుంచి హోప్‌ఐలాండ్ వరకు బోటింగ్ ఆకర్షణ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఇప్పటికే మూడు చెక్‌పోస్టులు నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తనిఖీల నిమిత్తం కొత్తగా ఒక స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని షాన్‌మోహన్ వెల్లడించారు.

టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టాలి

శాసనసభ సమావేశంలో సిటీ ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ సిటీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కాకినాడ నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరుచేసి వందల కోట్ల రూపాయలు దోచుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని శాసనసభలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కోరారు. శుక్రవారం జరిగిన శాసనసభ సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రభుత్వ, ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేయించుకుని వందల కోట్ల రూపాయలు దోచుకున్నాడన్నారు. సురేష్‌నగర్ మున్సిపల్ పార్కు స్థలం రెండు ఎకరాలపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి మళ్లీ ఆ స్థలం విలువను భారీగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ దుమ్ములపేట వద్ద ప్రైవేటు భూమిపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేయించి రూ.500 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడన్నారు. దీనిపై రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయడం, కమిషనర్‌ను బదిలీచేయడం తప్ప మంజూరు చేసిన బాండ్లను రద్దు చేయడంగాని, కారకులపై చర్యలు తీసుకోవడంగాని జరగలేదన్నారు. ఇప్పటికైనా టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి మంజూరు చేసిన బాండ్లను రికవరీ చేసి ప్రజాధనాన్ని దోచుకున్న ద్వారంపూడిపై చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిపై విజిలెన్స్, సీఐడీ విచారణ చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే ఆయా వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాగా మాజీ సీఎం జగన్మోహనరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కలిసి పేదవాడికి అందాల్సిన లక్షల టన్నుల రేషన్ బియ్యాన్ని కాకినాడ నుంచి ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని కొండబాబు ఆరోపించగా, దీనిపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సాగించిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని వెల్లడించారు.

నర్సింగ్ కళాశాలకు అనుమతులు మంజూరుచేయాలి

శాసనసభలో ఎమ్మెల్యే యనమల దివ్య



తుని రూరల్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): తుని పట్టణ పరిధిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య శాసనసభలో కోరారు . తునికి దాదాపు 80 కిలోమీటర్ల పరిధిలో నర్సింగ్ కళాశాల లేకపోవడంతో యువత ఇబ్బందులకు గురవుతున్నట్టు ఆమె ప్రస్తావించారు. ఇంటర్ బైపీసీ విద్య పూర్తి చేసుకున్న తరువాత మెడికల్‌లో సీటు రాక తమ భవిష్యత్తు దూరం చేసుకుంటున్నామని విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు స్థలం సిద్ధంగా ఉందని, ప్రభుత్వం చొరవ తీసుకుని మహిళా దినోత్సవం వేళ శుభవార్త చెప్పాలని ఎమ్మెల్యే దివ్య కోరారు. ఇప్పటికే సంబంధిత అంశంపై పూర్తి వివరాలు ఆరోగ్యశాఖా మంత్రికి అందజేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే తుని పరిసర ప్రాంతాలకు ఆరోగ్య సంజీవనిగా మారిన ప్రభుత్వ ఆసుపత్రిలో థైరాయిడ్ స్క్రీనింగ్ సెంటర్ అందుబాటులో లేక వ్యాధిని సకాలంలో గుర్తించక ఎందరో అనారోగ్యం బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఆరోగ్య శాఖ మంత్రి దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన థైరాయిడ్ స్క్రీనింగ్ సెంటర్‌ను ప్రారంభించేందుకు చొరవ చూపాలని దివ్య కోరారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ నేడు కాకినాడ రాక

కాకినాడ (ఆంధ్రజ్యోతి), మార్చి7: కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మరియు అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ పి.నారాయణ కాకినాడ రానున్నారు. ఈమేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం ఆయన విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పదిన్నర గంటల ప్రాంతంలో కాకినాడ చేరుకుంటారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలోని కళాక్షేత్రం ఆడిటోరియమ్‌లో జరిగే మహిళా దినోత్సవంలో పాల్గొంటారు. అనంతరం అధికారులతో సమీక్ష, పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నట్టు తెలిసింది.

జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే దొరబాబు


7

కండువా కప్పి ఆహ్వానించిన పవన్‌కల్యాణ్

సారా సమాచారం తెలిస్తే డయల్ 14405

» సారా తయారీ గ్రామాలు137
» మళ్లీ 2.0 నవోదయం ప్రారంభం
» వెల్లడించిన కలెక్టర్, ఎస్పీ

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 7(ఆంధ్రజ్యోతి) : నాటుసారాను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వివేకానంద హాల్‌లో శుక్రవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో కలిసి నాటుసారా నిర్మూలన, డ్రగ్స్ నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని సారారహితంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై మానుకోవాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి పొందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా సారా తయారు చేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సారా తయారీదారులపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాలో గుర్తించిన 137 గ్రామాల్లో తిరిగి గ్రామసభలు నిర్వహించాలన్నారు. అధికారులు గ్రామాలకు వెళ్లేటప్పుడు వివిధ శాఖల అధికారులుతో సమన్వయం చేసుకోవాలన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఏడు ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలోని 137 నాటు సారా తయారీ కేటగిరి గ్రామాలను గుర్తించామన్నారు. ఆ గ్రామాల్లో నాటు సారా తయారు చేసే కుటుంబాలను గుర్తించి వారికి పూర్తి అవగాహన కల్పించడంతోపాటు వారికి స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలన్నారు.వ్యాపారులు ఎవరైనా నల్లబెల్లం అమ్మితే లైసెన్సు రద్దు చేయాలన్నారు. నవోదయం 2.0 పోస్టర్లను కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.



మహిళా 'మణులు'

- వివిధ రంగాల్లో మహిళల రాణింపు
- ఇటు కుటుంబ బాధ్యతలు.. అటు అనేక పనుల్లో విజయాలు
- స్ఫూర్తిప్రదాతలుగా నేటితరం మహిళలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

స్త్రీ అంటేనే శక్తి స్వరూపంగా భావిస్తాం. కానీ అనాది నుంచి మహిళలు వంటింటికే పరిమితమైపోయారు. కానీ దశాబ్దాల కిందటే ఆకాశంలో సగం.. అవకాశంలో సగం అంటూ ఒక్కొక్క రంగంలో ప్రవేశించి తమ సత్తా చాటారు. ఆ తర్వాత అన్నింటా మేమే అన్నట్టు మహిళలు దూసుకెళుతున్నారు. ఇప్పుడు ఈ పని కేవలం పురుషులు మాత్రమే చేయగలరన్న రంగం లేదు. అన్నింటా వారు కాలుమోపడం కాదు, ప్రతి రంగంలోనూ తమదైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వీరి విజయాల వెనుక అలుపెరగని శ్రమ ఉంది. అనితర సాధ్యమైన స్థైర్యం ఉంది. ఇటు కుటుంబాన్ని, అటు తాము చేపట్టిన పనిని సమర్థవంతంగా నిర్వహిస్తూ విజయదుందుభి మోగిస్తున్నారు. చిన్నదో, పెద్దగా ఏదొక ఉపాధి.. లేదా ఉద్యోగం.. ఇలా విభిన్నమైన రంగాల్లో తమ కృషిని సాగిస్తున్న మహిళల పరిచయాలు ఇవి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయా మహిళల విజయ గాథలను.. మీరూ చదివేయండి..!





తయారు చేసిన తినుబండారాలతో సత్య.. ఉండలు, అచ్చుల తయారీలో బిజీగా ఉన్న మహిళలు, సత్య

థర్టీ ఇయర్స్.. 'ఉండ'స్త్రీ..

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

కొందరు వారసత్వంగా వచ్చిన వ్యాపారాన్ని మధ్యలోనే వదిలేస్తారు. కాలానుగుణంగా నిర్వహించలేకనో.. ఇతరత్రా కారణాలతో స్వస్తి పలుకుతారు.. మరికొందరు మాత్రం ఇలాంటి వ్యాపారాలను కొనసాగిస్తుంటారు. తమ కుటుంబ పోషణ కోసం తీవ్రంగా శ్రమిస్తుంటారు. ఇదే కోవకు చెందిన వారు ఆమె.. తమ అత్తమామలు, వారి పూర్వీకులు చేసిన తినుబండారాల తయారీ వ్యాపారాన్ని గత 30 ఏళ్లగా నిర్వహిస్తూ.. తనతో పాటు మరో 20 మందికి ఉపాధి చూపుతున్నారు. అందరి నోళ్లను తీపి చేస్తూ.. ఒక 'ఉండ'స్త్రీనే.. నడుపుతున్నారు. సాలిగ్రామ సత్య, శ్రీనివాస్ దంపతులు కాకినాడ నగరంలోని రాజాజీవీధి, నెల్లి అప్పన సెంటర్లో నివసిస్తున్నారు. సుమారు 30 ఏళ్ల కిందట సత్య ఓ సాధారణ గృహిణి, ఆమె భర్త శ్రీనివాస్ పోలియో బారిన పడడంతో ఒక చేయి పనిచేయదు.. వీరి కుటుంబీకులు గతంలో రకరకాల తినుబండారాలు తయారు చేసేవారు.. వారికి సత్య, ఆమె భర్త సహకరించేవారు.. తర్వాత కాలంలో తన భర్త, ఇద్దరి పిల్లల పోషణ భారాన్ని ఆమె తీసుకుంది. మరోవైపు శ్రీ సాయి బాలాజీ గ్రూప్లో సభ్యురాలిగా చేరింది. మహిళా స్వయం సహాయక రుణాలను తీసుకుని తినుబండారాల వ్యాపారాన్ని సుమారు 30 ఏళ్లగా సక్సెస్ ఫుల్‌గా నడిపిస్తోంది. వేరుశెనగ ఉండలు, నువ్వుల ఉండలు, మరమరాల ఉండలు, పేలాల ఉండలు, నువ్వుల అచ్చులు, కరకజ్జపు ఉండలు, గుల్ల శనగపప్పు ఉండలు, కొబ్బరి ఉండలు.. ఇలా సుమారు పది రకాల తినుబండారాలను నిత్యం తయారుచేస్తున్నారు. వీటి తయారీ కోసం సుమారు 15 మంది మహిళలు ఉదయం పది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు పనిచేస్తున్నారు. వారి పనితీరు ఆధారంగా వారికి డెయిలీ పేమెంట్ అందజేస్తున్నారు. అంతేకాదు వీరు తయారీ చేస్తున్న ఈ తినుబండారాలను శుభ్రంగా ప్యాక్ చేసి.. విక్రయిస్తున్నారు. కాకినాడ నగరం, గ్రామీణ ప్రాంతాలతోపాటు యానాం, రామచంద్రపురం, ద్రాక్షారామం, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, గొల్లప్రోలు వంటి ప్రాంతాల నుంచి అనేక మంది చిరువ్యాపారులొచ్చి కొనుగోలు చేస్తున్నారు.

స్వశక్తితో ఎదగాలని.. : సత్య

"మా పెళ్లయిన కొత్తలో నేను, నా భర్త మా అత్తమామల వ్యాపారంపైనే ఆధారపడి జీవించేవాళ్లం.. తర్వాత వారి తదనంతరం.. ఆ వృత్తే జీవనాధారమైంది. అంతంతమాత్రంగా ఆర్థిక పరిస్థితులున్న తమకు మహిళా స్వయం సహాయక రుణాలు చేయూతగా నిలిచాయి. ఆ రుణాల ద్వారానే వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. నేనే కాదు.. నా వద్ద సుమారు 15 మంది నిత్యం మహిళలు పనిచేస్తున్నారు. వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. మాకు నగరపాలక సంస్థ మెప్మా అధికారులు కూడా బాగా సహకరిస్తున్నారు. ఇటీవలే మమ్మల్ని హైదరాబాద్ తీసుకువెళ్లారు. అక్కడ మూడు రోజులపాటు వ్యాపారాన్ని ఎలా మార్కెట్ చేసుకోవాలనే దానిపై శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ చేసేందుకు కూడా ప్రయత్నిస్తున్నాం"



అమ్మ స్ఫూర్తి.. ఉద్యోగ దీప్తి!

ఒకరు డీఎస్పీ.. మరొకరు మేజర్





అంబాజీపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. మాది శ్రీకాకుళం జిల్లా కొర్లకోట. తల్లితండ్రు లిద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి, ఆపై ఇంటర్, ఇంజనీరింగ్ వైజాగ్‌లో పూర్తిచేశాను. రెండేళ్లపాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కూడా చేశా. అమ్మ సుగుణవేణి పెళ్లయ్యాక కష్టపడి చదివి ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించారు. చెల్లి ప్రతిభ ఆర్మీలో మేజర్‌గా మధ్యప్రదేశ్‌లో పని చేస్తోంది. అమ్మ, చెల్లి స్ఫూర్తితో 2013 నుంచి గ్రూప్స్‌కు ప్రిపేరయ్యా. 2020లో గ్రూప్-2కు ఎంపికయ్యి ఎక్సైజ్ ఎస్ఐగా శ్రీకాకుళంలో తొలి పోస్టింగ్ వచ్చింది. ఏడాదిన్నర పాటు అక్కడ పనిచేశా. తర్వాత గ్రూప్-1 ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కఠోర శ్రమతో సాధన చేశాను. సమాజంలో యువత సోషల్‌మీడియా ప్రభావానికి గురికాకుండా.. ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో చదువుకోవాలని సూచిస్తున్నా. పోలీస్ ఉద్యోగమంటే కత్తిమీదసాము లాటింది, అయినప్పటికీ తన చెల్లి మేజర్‌గా పనిచేస్తుండడంతో ఆమె అందించే ధైర్యసహాయంతో ఈ ఉద్యోగంలో చేరాను. డీఎస్పీ శిక్షణ పూర్తిచేసుకుని కొత్తపేట సబ్ డివిజన్‌లో... కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు శిక్షణ పొందు తున్నాను. అంబాజీపేట ఎస్ఐగా తొమ్మిదివారాల పాటు శిక్షణ ఉంటుంది.

చెయ్యేరు టూ.. శ్రీహరికోట

- ఇస్రోలో శాస్త్రవేత్తగా రాణిస్తున్న తేజస్విని



కాట్రేనికోన, మార్చి7 (ఆంధ్రజ్యోతి): ఆమె సామాన్య రైతు కుటుంబంలో పుట్టి.. ఉన్నత విద్యనభ్యసించి శ్రీహరికోటలో సైంటిస్టుగా రాణిస్తూ పలువురి అభినందనలు పొందుతున్నారు. చెయ్యేరుకు చెందిన చిక్కం కాశీవిశ్వేశ్వరరావు, సత్యవతి దంపతుల కుమార్తె తేజస్విని. ఈమె ఒకటి నుంచి ఐదో తరగతి వరకు వివేకానంద పబ్లిక్ స్కూల్, ఆరు నుంచి పదోతరగతి వరకు అమలాపురం ఆదిత్య స్కూల్, అనాతవరం ప్రసిద్ధలో పాలిటెక్నిక్, బీవీసీ కళాశాలలో ఇంజనీరింగ్ చదివారు. ప్రస్తుతం రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో పనిచేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో 'ఆంధ్రజ్యోతి' మాట్లాడుతూ భారత అంతరిక్ష కేంద్రంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతోందన్నారు. ఉద్యోగంలో చురుగ్గా రాణిస్తూ కోనసీమకే ఆణిముత్యంగా నిలిచారు.

సమాజ సేవకులు



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

- సామాజిక సేవలో వైశ్య మహిళలు
- వాసవీ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్
- 11 ఏళ్ల నుంచి సేవా కార్యక్రమాలు



వ్యవస్థాపకురాలు శ్రీదేవి

మండపేట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మానవసేవే మాధవసేవ. సేవ చేసేందుకు చదువుతో పని లేదు. ధనంతో పని లేదు. కేవలం సంకల్పబలం, చేయాలనే పట్టుదల ఉంటే చాలు ఏదైనా చేయవచ్చు అంటున్నారు మండపేట పట్టణానికి చెందిన వైశ్య మహిళలు. వాసవీ మహిళా వెల్ఫేర్ అసోషియేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు వారణాసి శ్రీదేవి 11 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా 30మంది మహిళలతో కలిసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రతియేటా మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ, వృద్ధులు, అనాథలకు శీతాకాలంలో దుప్పట్ల పంపిణీ, వేసవిలో చలివేంద్రాల నిర్వహణ, మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

ఆలోచన ఎలా వచ్చింది..

మండపేటకు చెందిన వారణాసి శ్రీదేవి, 9వ తరగతి వరకు చదువుకున్నారు. 2009లో ఆమె స్నేహితురాలు ఆసుపత్రిలో ప్రసవ సమయంలో రక్తం కోసం ఇబ్బంది పడుతోంది. ఆ సమయంలో రక్తం లభ్యం కావటం ఇబ్బందికరంగా మారింది. రక్తం లభ్యం అయినప్పటికీ చివరికి తల్లీబిడ్డ దక్కలేదు. వారిమరణంతో తీవ్రంగా కలత చెందిన శ్రీదేవి మహిళ మరణానికి ప్రధాన కారణం రక్తం లభ్యం కాకపోవడమేనని చలించి ఆమె తొలిసారిగా మహిళలు కూడా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్న ఆలోచన రావడం ఆనాటి నుంచి ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి 100 మంది రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా మారారు. యేటా నిర్వహించే రక్తదాన శిబిరంలో 100 ప్యాకెట్‌లు సేకరించి కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంకుకు రక్తం ఇస్తున్నామని ఆమె చెప్పారు. అలాగే తమ ట్రస్టు ద్వారా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, వేసవిలో చలివేంద్రాలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తమ ట్రస్టుకు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇమ్మిడిశెట్టి నాగభూషణం సహకారం అందిస్తున్నారన్నారు. తమ సొంత నిధులు, దాతలు ముందుకు వచ్చి సహకారం అందిస్తుంటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీదేవి చెప్పారు.

సూర్యకిరణాలు

- ఆదర్శంగా సూర్య గ్రూపు సభ్యులు
- ఏలేశ్వరంలో స్వయం ఉపాధిలో రాణిస్తున్న మహిళలు



రొట్టెలు తయారు చేస్తున్న పొదుపు సంఘం మహిళలు

ఏలేశ్వరం, మార్చి 7(ఆంధ్ర జ్యోతి): గతంలో బ్యాంకులు మంజూరు చేసిన సొమ్మును సమానంగా పంచుకోవడం ఆనవాయితీగా ఉండేది. కానీ ప్రభుత్వం, అధికారుల కృషితో బ్యాంకులు సమకూర్చుతున్న రుణాలను పంచుకోకుండా ఆర్థిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో మెప్మా సౌజన్యంతో మహిళా సంఘాలు చురుకుగా పనిచేస్తున్నాయి. పట్టణానికి చెందిన సూర్య గ్రూపు సభ్యులు చేపట్టిన కార్యక్రమాలే దీనికి నిదర్శనం.

బ్యాకరీ నిర్వహిస్తూ..

పట్టణంలోని వెంగళరావు కాలనీలో 2001 సంవత్సరంలో సూర్య గ్రూపును ప్రారంభించారు. ఈ సంఘానికి అధ్యక్షురాలిగా పైడితల్లి, కార్యదర్శిగా గంగాభవాని వ్యవహరిస్తున్నారు. వీరితోపాటు మరో 8మంది కలిసి బ్యాంకులు ఇచ్చిన రుణాన్ని సద్వినియోగం చేసునే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో బ్యాంకు ఇచ్చిన రూ.8 లక్షలతో బేకరీ యూనిట్‌ను ప్రారంభించారు. గ్రూపు సభ్యులు సమష్టిగా పనిచేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రొట్టెలు, రస్కులు, ఇతర బేకరీ తినుబండారాలను తయారు చేస్తూ స్థానికంగా అమ్మడమే కాక ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా విక్రయాలను సాగిస్తున్నారు. ఆరంభంలో కొంచెం ఇబ్బందులు పడినా సభ్యులంతా సహకరించడంతో వ్యాపార కార్యక్రమం సులభంగానే ఉందని మహిళలు తెలుపుతున్నారు. మెప్మా, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ గల్లా సాయికుమార్ సంఘాలను ప్రోత్సహిస్తున్నారని వారు అంటున్నారు. నష్టాలు రాకుండా వారి కుటుంబ జీవనోపాధికి ఈ ఆర్థిక కార్యక్రమం దోహదపడుతుందని సూర్య గ్రూపు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మహిళ బలమే..కుటుంబ బలం

'నన్నయ' వీసీ ప్రసన్నశ్రీ.. జేఎన్టీయూకేలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీలు ప్రసాద్,ప్రసన్నశ్రీ



జేఎన్టీయూకే, మార్చి7(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె కుటుంబాన్ని బలపరుస్తుందని ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూకేలోని అలూమ్నీ ఆడిటోరియంలో శుక్రవారం జేఎన్టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసన్నశ్రీ మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన, సాధికారత సమాన అవకాశాలను ప్రోత్సహించేందుకు మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.తల్లి మొ దలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను మహిళ అలవోకగా నిర్వహించగలదన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అవకాశాలు కోసం ఎదురుచూడకుండా అవకాశాలను అందిపుచ్చుకుని తమను తాము నిరూపించుకోవాలన్నారు. వర్సిటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకూ రూ20,000 చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తుండగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతీ విద్యార్థినికి స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు ఫౌండేషన్ ఛైర్మన్ అవెంటెల్ కంపెనీ సీఈవో డాక్టర్ అబ్బూరి విద్యాసాగర్, మేనేజింగ్ ట్రస్టీ శారద ముందుకువచ్చారన్నారు. అనంతరం వీసీ ప్రసన్నశ్రీని సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. వర్సిటీ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ గ్రీవెన్సెస్ డైరెక్టర్ యూవీ రత్నకుమారి కోఆర్డినేటర్ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రెక్టార్ కేవీ రమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సుస్వరాణులు

- డోలు సన్నాయిలో ఉద్దండులు
- శాస్త్రీయ సంగీతంలో రాణిస్తున్న ఏడిద మహిళలు



శాస్త్రీయ సంగీతంలో రాణిస్తున్న వెంటూరి కుటుంబ మహిళలు

మండపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇళ్లల్లో శుభకార్యాలు, దేవాలయాల్లో ఉత్సవాలు, ప్రముఖుల సన్మానాల సమయంలో వినిపించే శాస్త్రీయ సంగీత వాయిద్యాలు డోలు సన్నాయి. భారతీయ శాస్త్రీయతకు అద్దం పట్టె డోలు సన్నాయి మేళమంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. డోలు సన్నాయి అనే సరికి అందరు మగాళ్ల మాత్రమే కనిస్తారు. అలాంటి శాస్త్రీయ సంగీతంలో 80 ఏళ్ల చరిత్ర కలిగిన కళాకారుల కుటుంబ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో ఉంది. కాని గ్రామానికి చెందిన వెంటూరి సాహెబ్ కుటుంబం 80 ఏళ్ల నుంచి శాస్త్రీయ సంగీత కళను పోషిస్తోంది. వీరి కుటుంబంలో 25 మందికి పైగా కళాకారులు వున్నారు. ఏడిదలో వెంటూరి సాహెబ్ డోలు సన్నాయి అంటే తెలియని వారుండరు. ఆ కుటుంబంలో పురుషలతోపాటు మహిళలు సంగీతంలో రాణిస్తున్నారు. అలాగే మనుమరాళ్లు ఆయన కళను కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. కుటుంబ సభ్యులు వద్ద నేర్చుకున్న విద్యలో రాణిస్తున్న మహిళ కళాకారిణులు రాష్ట్రంలో సుప్రసిద్ధ దేవాలయాలు, రాజకీయ ప్రముఖుల ఇంట పెళ్లిళ్ల శుభకార్యాలలో వీరి కళ ద్వారా ఏడిద గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు. వీరు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. వీరి కళా నైపుణ్యానికి పలువురు సింహ తలాటాలు, గండపెండారాలు,బంగారు కడియాలు, వివిధ బహుమతులతో సత్కరించారు.



నాదస్వరంలో రాణించుతున్న సీతారత్నం సోదరిమణులు

పురుషులతో సమానంగా..

డోలు సన్నాయి మేళంలో డోలు, సన్నాయి, చిన్నహార్మోనియం బాక్సుతాళం ఉంటాయి. ఆరు నుంచి 8మంది వరకు బృందంగా కచేరి నిర్వహిస్తారు. సాధారణంగా మగవాళ్ల డోలు వాయించుతుంటే మహిళలు మాత్రం నాద స్వరం వాయించుతారు. ఎక్కడ వీరు కచేరి చేసినా అందులో ప్రత్యేక ఆకర్షణగా మహిళలు ఉంటారు. ఎక్కడ కార్యక్రమం జరిగినా కటుంబ సమేతంగా శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహిస్తుంటారు. తమ కుటుంబంలో మహిళలకు తామే శిక్షణ ఇచ్చి కళాకారులుగా తయారు చేస్తామని వెంటూరి సాహెచ్ మనుమడు వెంటూరి సాహెబ్(చిన్న) తెలిపారు.

మా నాన్న వద్ద నేర్చుకున్నాను

మా నాన్న వెంటూరి సత్యనారాయణ ఉచితంగా చాలామందికి డోలు సన్నాయి వాయిద్యం నేర్పించేవారు. అందరితోపాటు నేను కూడా వాళ్లతో నాద స్వరం నేర్చుకున్నాను. అనేక కచేరిలలో పాల్గొన్నాను. అప్పుడు నేర్చుకున్న విద్య ఇప్పుడు నన్ను కళాకారిణిగా గుర్తింపు తేవడంతోపాటు నా కుమారుడు కూడా డిగ్రీ చదువుకుంటూ నాతో పాటు ఈ రంగంలో రాణిస్తున్నాడు. ఇలా మా వంశ పారంపర్యంగా మా తాత నుంచి నేటి వరకు ఈ కళలో రాణించడం అదృష్టంగా భావిస్తున్నాను.

-డి.సీతారత్నం, సంగీత కళాకారిణి, మండపేట.

మంచి గుర్తింపు వచ్చింది



మా కుటుంబ సభ్యులతో కలిసి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌చ ఒడిస్సా తదితర రాష్ట్రాల్లో కూడా శుభ కార్యాలు, దేవాలయాల్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటుంటాం. మా కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనే కార్యక్రమం మాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. శాస్త్రీయ సంగీతానికి నేటికీ ప్రోత్సాహం తగ్గలేదు. ఈ కళ ద్వారా మాకు మంచి గుర్తింపు వచ్చింది.

-వెంటూరి రమాదేవి, సంగీత కళాకారిణి, ఏడిద.

10న కాకినాడలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ, మార్చి7 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కే.లచ్చారావు తెలిపారు. ఫైక్లాస్ కంపెనీల్లో గ్రోత్ అసోసి యేట్, భవి క్రియేషన్స్ కంపెనీలో డిజైనర్, టెలీకాలర్, మార్కెటింగ్ పర్సన్స్, ఆక్వా ప్రాసె సింగ్ కంపెనీలో వివిధవిభాగాలు, ఇసుజు మోటార్స్ ఇండో ఎం ఐఎం, హోండాయ్ మోబీస్, పానా సోనిక్, కెఐఎంఎల్ కంపె నీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. ఆసక్తి గలవారు ఆ రోజు ఉదయం 9 గంటలకు కాకి నాడ కలె క్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో హాజ రుకావాలన్నారు. వివరాలకు 7799376333లో సంప్రదించాలన్నారు.

అద్వితీయం.. సీతారామచంద్రస్వామి మహోత్సవం


సర్పవరం జంక్షన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో హనుమ, లక్ష్మణ సహిత సీతారామచంద్రస్వామి జీరోద్ధరణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం రెండోరోజూ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి జీరోద్ధరణ మహోకుంభ సంప్రోక్షణ కార్యక్రమాన్ని భీమవరం త్రిదండి రామచంద్ర జీయర్‌స్వామి, గోవింద జీయర్, త్రిదండి అహోబిలం రామానుజజీయర్ స్వామీజీ హాజరై ప్రారంభించారు. భక్తుల నడుమ వైభవంగా నిర్వహిస్తున్నారు.

సాలెగూడు.. అల్లె చూడు..!

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నరేంద్రగిరి కొండ మార్గంలో శుక్రవారం తెల్లవారుజామున మంచుకురిసే వేళలో పొదల మాటున ఓ సాలీడు గూడు అల్లుతుండగా ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్ మనిపించిందిలా... - ప్రత్తిపాడు



వేకువజామున గూడు అల్లుకుని..



తెల్లవారుతున్న సమయంలో తీగలమయమై...



తెల్లారేసరికి చెట్టు కొమ్మలకు వేలాడుతూ కనిపించి...

అభివృద్ధి పనులకు ఆమోదం

- అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సమావేశం
- 43 అజెండాలు ప్రవేశపెట్టిన అధికారులు
- పాత, కొత్త సీసీ కాటేజీ, ప్రకాష్‌సదన్ నందు సుమారు రూ.కోటితో మరమ్మతులు
- 70శాతం కేంద్రనిధులు, 30 శాతం దేవస్థానం నిధులతో కొండ దిగువున పనులు
- సత్యదేవుడి వార్షిక కల్యాణ నిర్వహణకు ఆమోదం

అన్నవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం దేవస్థానం ఛైర్మన్ ఐవీ రోహిత్ ఆమోదం తెలిపారు. శుక్ర వారం జరిగిన ట్రస్టు బోర్డు సమావేశంలో ఈవో సుబ్బారావు, అన్ని విభాగాల ఏఈఈలు, సూపరెంటెండెంట్‌లు పాల్గొని 43 అజెండాలు ప్రవేశపెట్టారు. వాటిలో ప్రధానంగా రూ.39.75 లక్షలతో ప్రకాష్‌సదన్, రూ.39.95 లక్షలతో కొత్తసీసీ కాటేజీ, రూ.40లక్షల వ్యయంతో పాతసెంటినరీ కాటేజీలో మరమ్మతులు, లీకేజీలు అరికట్టడానికి రూపొందించిన అంచనా వ్యయాన్ని ఆమోదించి దేవదాయ కమిషనర్‌కు నివేదించాలని ఆమోదించారు. సత్యదేవుడి వార్షిక కల్యాణానికి రూ.27 లక్షలతో విద్యుద్దీప అలంకరణలు, లైవ్‌టెలికాస్టు, క్లాత్‌డెకరేషన్, తదితర పనులుకు ఆమోదం లభించింది. కొండదిగువన భక్తుల సౌకర్యార్థం 70శాతం కేంద్రప్రభుత్వ నిధులు, 30 శాతం దేవస్థానం నిధులతో టాయిలెట్స్ నిర్మాణం, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు ఆమోదించి దేవదాయ కమిషనర్‌కు నివేదించాలని సూచించారు. వ్రత పురోహితులకు ప్రస్తుతం టిక్కెట్ల ధరపై ఇస్తున్న రెమ్యునరేషన్‌లో జీతాలు పోను ఏరియర్స్ రూపంలో ఇచ్చే మొత్తాన్ని 50 శాతం నుంచి 60శాతానికి పెంపు, కార్పస్ ఫండ్‌ను 50నుంచి 40శాతానికి తగ్గించి పురోహితుల వేతనాన్ని వార్షికపెంపు రూ.1000 నుంచి రూ.2000, పింఛన్‌ను రూ.500 నుంచి రూ.1000కి పెంచాలనే అభ్యర్థనను ఆమోదించి దేవదాయ కమిషనర్ ఆదేశాలతో అమలుచేయాలని పేర్కొన్నారు. స్వామివారి ప్రసాదానికి వినియోగించే ఆవు నెయ్యి కిలో రూ.590కి విజయాడైరీ, సంఘం డైరీలు లోయెస్ట్ టెండర్ కోడ్ చేయగా వాటిని ఆమోదించారు. ఎండ వల్ల రత్నగిరిపై భక్తుల కాళ్ల కాలకుండా ఉండేందుకు రూ.3.65 లక్షలతో కూల్‌పేయింట్ వేయడానికి, రూ.22 లక్షలతో సత్యదేవుడి వార్షిక కల్యాణ నిర్వహణ, రూ.10 లక్షలతో రథశాల వద్ద పనులు, రూ.11.26 లక్షలతో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణాలకు వ్యయం, రూ.9లక్షలతో కేశఖండనశాల వద్ద టాయిలెట్ల నిర్మాణం, రూ.3.75 లక్షలతో దేవస్థానం ఆసుపత్రికి రంగులు, బలిఘట్టం సత్యదేవుడి ఆలయంలో అవసరమైన సిబ్బంది నియామకం తదితర పనులకు ఆమోదం లభించింది.

కారు ఢీకొని ఉపాధ్యాయుడి మృతి

అటవీ శాఖ ఉద్యోగినికి తీవ్ర గాయాలు



మృతిచెందిన చిన్నబ్బాయి

గోకవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందగా అటవీశాఖ ఉద్యోగిని తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. వై.రామవరం మండలం గాలిపాడు గ్రామానికి చెందిన వలల చిన్నబ్బాయి (52) జగ్గంపేట మండలం గోవిం దపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తు న్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో గోకవరంలో నివాసముంటున్నారు. శుక్రవారం విధుల నిమిత్తం చిన్నబ్బాయి మోటారుసైకిల్‌పై పాఠశాలకు గోవిందపురం బయలుదేరారు. మార్గ మధ్యలో అటవీశాఖలో కొత్తపల్లి బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రెడ్డి విజయదుర్గ అనే ఉద్యోగిని ఆయనను లిఫ్ట్ అడిగారు. దీంతో ఆమెను కూడా మోటారు సైకిల్‌పై తీసుకెళ్తుండగా కొత్తపల్లి గ్రామ శివారున ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో కాకినాడ వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు వారి మోటారుసైకిల్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్నబ్బాయి అక్కడికక్కడే మృతిచెందగా విజయదుర్గకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో గోకవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో... సీఏలదే కీలకపాత్ర

ఐసీఏఐ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్



కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రసన్నకుమార్

కాకినాడ సిటీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థికాభివృద్ధిలో చార్టెర్డ్ అకౌంటెంట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఇండియన్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఇనిస్టిట్యూట్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు డి.ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. కాకినాడలోని చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఇనిస్టిట్యూట్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలోని భారత రత్న ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహానికి, ఐసీఏఐ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవి కపాడియా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఐసీఏఐ ఆధ్వర్యాన అమరావతిలో ఎంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. సంస్థ కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జీఎస్‌టీ చట్టంపై అవగాహన కల్పించడంలో చార్టెర్డ్ అకౌంటెంట్స్ విశేష కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌ను శాలువాతో సత్కరించారు. కాకినాడ చాప్టర్ ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, కార్యదర్శి పాండు రంగమూర్తి కోశాధికారి సూర్యనారాయణ మూర్తి, లోక్‌నాథ్, వెంకటరమణ,చార్టెర్డ్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

పెళ్లి బృందం వ్యాన్ బోల్తా

ఏలూరు నుంచి అన్నవరం వెళ్తుండగా ప్రమాదం

పలువురికి స్వల్పగాయాలు



బోల్తా పడిన వ్యాన్

రాజానగరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వివాహం అనంతరం అన్నవరం సత్యదేవుని సన్నిధిలో వ్రతం జరిపించేందుకు నూతన వధూవరులు, బంధువులతో పయనమైన వ్యాన్ మార్గమధ్యలో తూర్పుగోదావరి జిల్లా తూర్పుగోనగూడెం వద్ద జాతీయ రహదారిపై బోల్తా పడింది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు జిల్లా పెదవేగి మండలం జయపురం గ్రామం నుంచి నూతన వధూవరులు, బంధుగణంతో వ్యాన్‌లో అన్నవరం సత్యదేవుని దర్శనానికి బయల్దేరారు. మార్గమధ్యలో తూర్పుగోనగూడెం వద్దకు చేరుకునే సరికి వ్యాన్ స్టీరింగ్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి హైవే నుంచి సర్వీసు రోడ్డుకు అమర్చిన ఐరన్ మెస్‌తో పాటుగా విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొని వ్యాన్ బోల్తా పడింది. ప్రమాదంలో నూతన వధూవరులకు గాయాలేమీ కాలేదు. స్వల్పగాయాలైన కొందరికి 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారు. సమాచారం అందుకున్న రాజానగరం ఏఎస్‌ఐ మణి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం బంధువులంతా అన్నవరం వెళ్లారు.

చెట్టు పై నుంచి పడి యువకుడి మృతి

మారేడుమిల్లి, మార్చి7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుండాడ పంచాయతీ కుండాడ గ్రామానికి చెందిన కుండ్ల సురేష్ రెడ్డి(27) చింత పండు కోసేందుకు చెట్టు పైకి ఎక్కి కాలు జారి కింద పడిపోయాడు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే దొరబాబు

కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అదే బాటలో జడ్పీ వైస్‌ఛైర్మన్, పలువురు ప్రజాప్రతినిధులు



పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే దొరబాబు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్

పిఠాపురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం దొరబాబుకు పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు జనసేనలో చేరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ కొత్తపల్లి పద్మబుజ్జి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మొగలి బాబ్జీ, ఏలేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం ఏరియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపల్లి చినబాబీ, డాక్టర్ సెల్స్ విభాగానికి చెందిన డాక్టర్ పంతం రాథేష్, శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం మాజీ ఛైర్మన్ రెడ్డెం జనార్ధన్, అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు సహా పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సొసైటీ అధ్యక్షులు, వైసీపీ కీలక నేతలు జనసేనలో చేరగా వారిని పవన్ ఆహ్వానించారు. మరికొంత మంది వైసీపీ సర్పంచ్‌లు, ముఖ్యనేతలను రాష్ట్ర మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీలోకి ఆహ్వానించి జనసేన కండువాలు కప్పారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్, శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, పిఠాపురం జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులున్నారు.

తాటిపర్తిలో ఉభయ తెలుగురాష్ట్రాల నాటక పోటీలు ప్రారంభం



గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో నాటక పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

గొల్లప్రోలు రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. అపర్ణా నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో అపర్ణా కళాతోరణం బత్తుల మురళీకృష్ణా కళా వేదికపై ఈనెల 12వరకూ జరిగే ఈ పోటీలను జనసేన నాయకుడు ఓదూరి కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అపర్ణా ఆలయ కమిటీ ఛైర్మన్ కుంపట్ల సత్యనారాయణ, ప్రధాన అర్చకుడు ఆకొండి ప్రభాకరశాస్త్రి, జనసేన మండలాధ్యక్షుడు అమరాది వల్లీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణమూర్తి, నాటక కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

అమలాపురం టౌన్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కారు బాడుగ విషయంలో పార్టనర్స్ మధ్య ఏర్పడిన వివాదంలో మాటామాటా పెరగడంతో మనస్తాపం చెందిన వివాహిత అంకల వల్లీశ్రీదుర్గ (32) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పట్టణ సీఐ పి.వీరబాబు శుక్రవారం తెలిపారు. మృతురాలి తల్లి అంకల రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహానికి శవపంచనామా పూర్తి చేసి పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అమలాపురం ముస్లింవీధికి చెందిన వల్లీశ్రీదుర్గ అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన సానబోయిన శివాజీ ప్రైవేటు బ్యాంకులో పనిచేసేవారు. వారిద్దరు కలిసి బ్యాంకులో లోను తీసుకుని కిరాయికి తిప్పేందుకు కారును కొనుగోలు చేశారు. రూ.2.80లక్షలు పేమెంట్‌గా చెల్లించి రూ.7లక్షలు ఫైనాన్స్ మీద కారును తీసుకుని గత కొంతకాలంగా కిరాయికి తిప్పుతున్నారు. గతంలో కిరాయి డబ్బులు పంపకాల విషయంలో ఎటువంటి వివాదాలు లేవు. ఇటీవల కుంభమేళాకు వెళ్లిన కారు మరమ్మతులకు రావడంతో కారును తాను నడుపుతానని శివాజీ పట్టుబట్టాడు. దానికి తోడు కిరాయి విషయంలో ఇద్దరి మధ్య వివాదం ఏర్పడింది. సక్రమంగా కిరాయి సొమ్ములు ఇవ్వడం లేదని ఇటీవల జరిగిన అనేక విషయాలను వివరిస్తూ వల్లీశ్రీదుర్గతో శివాజీ ఘర్షణకు దిగాడు. మాటామాటా పెరిగింది. దాంతో మనస్తాపం చెందిన వల్లీశ్రీదుర్గ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి భర్త రెడ్డి సతీష్‌తో పాటు ఒక పాప ఉంది. మృతురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ కిశోర్‌బాబు తెలిపారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

కాకినాడ క్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత కారణాలతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం కాకినాడలో జరిగింది. బ్యాంక్‌పేటకు చెందిన వి.అనీల్‌కుమార్ (22) అవివాహితుడు. ఆనంద్ థియేటర్ సమీపంలో ఓ ఛార్టెర్డ్ అకౌంటెంట్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఆ యువకుడికి ఏమి కష్టం వచ్చిందో తెలియదు కానీ గురువారం రాత్రి అనీల్‌కుమార్ కుటుంబమంతా భోజనం చేసి నిద్రించారు. శుక్రవారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో తండ్రి రవికుమార్ లేచి చూసేసరికి అనీల్‌కుమార్ గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని కనిపించాడు. వెంటనే జీజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో అనీల్ కుమార్ మృతిచెందాడు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అపహరణ కేసులో... నిందితుడి అరెస్ట్

గోకవరం, మార్చి7 (ఆంధ్రజ్యోతి): బాలిక అపహరణ కేసులో రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన యువకుడు రాయుడు శివను అరెస్ట్ చేసినట్టు ఎస్‌ఐ వీఎన్‌వీ పవన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదుతో ఈనెల 5న మిస్సింగ్ కేసుగా నమోదు చేశామన్నారు. బాలికను శివ పెళ్లి పేరుతో అపహరించుకుపోయినట్టు తేలడంతో అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా 15 రోజులు రిమాండ్ విధించారని ఎస్‌ఐ పేర్కొన్నారు.

బస్సు డ్రైవర్ మృతదేహం అప్పగింత

ఏలూరు క్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బస్సు ప్రమాదంలో మృతిచెందిన డ్రైవర్ మృతదేహానికి శుక్రవారం ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. శ్రీకాకుళం జిల్లా ములగవలస గ్రామానికి చెందిన ముంగంటి మధుసూదనరావు (38) 10 ఏళ్ల నుంచి కాకినాడలో ఉంటూ రమణా ట్రావెల్స్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఏలూరు సమీపంలోని మెయిన్‌బైపాస్ చొదిమెళ్ళ వద్ద హైవే మధ్యలో పంచర్ అయి ఆగిపోయిన సిమెంటు లారీని రమణ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తూ ఈనెల 6న వేకువజామున ఢీ కొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మధుసూధనరావు, మరో ముగ్గురు ప్రయాణికులు మరణించారు. మృతుడి ఆచూకీ గురువారం గుర్తించారు. బంధువులు శుక్రవారం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఏలూరు రూరల్ ఎస్‌ఐ సీదుర్గాప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ జీవరత్నం పోస్టుమార్టం జరిపించి బంధువులకు అప్పగించారు.

కాకినాడలో ఏడు పరిశ్రమలకు నోటీసులు

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఏడు పరిశ్రమలు వాటి నీటి వినియోగ చార్జీలు 2019 నుంచి నేటి వరకు సుమారు 87 కోట్ల 21లక్షల 91వేల రూపాయలు బకాయి ఉన్నందున వాటికి నోటీసులు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్, కాకినాడ సీపోర్ట్, జీఎంఆర్ ఎనర్జీ లిమిటెడ్, ఎంపీ శశిధర్ అండ్ కో, అశోక ఎంటర్‌ప్రైజెస్, అంజనీ ఏజెన్సీస్, అన్నపూర్ణ మైరెన్స్ నుంచి సుమారు రూ.87కోట్ల 21లక్షల 91వేలు నీటి వినియోగ బకాయిలు తక్షణం చెల్లించాలని నోటీసులు జారీ చేశామని స్పందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

నేడు పిఠాపురంలో జాతీయ లోక్ అదాలత్

పిఠాపురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కాంప్లెక్సు ఆవరణలో శనివారం జాతీయ లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఏ.వాసంతి తెలిపారు. విచారణలో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. రాజీపడతగినవటువంటి సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్, వాహనాల ప్రమాదాల కేసులు, కుటుంబ తగాదాలు, పీఎల్పీ కేసులను పరిష్కరించుకోవచ్చునన్నారు.

మంగళగిరి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే దొరబాబు

● భారీ కార్ల ర్యాలీ

పిఠాపురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీలో చేరేందుకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు భారీ కార్ల ర్యాలీతో మంగళగిరి బయలుదేరి వెళ్లారు. పిఠాపురం పట్టణంలోని తన నివాసం నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుచరులతో కలిసి బయలుదేరారు. పిఠాపురంలోని పాదగయ క్షేత్రంవద్ద పూజలు నిర్వహించారు. ఆయన వెంట వెళ్లిన వారిలో జడ్పీ వైస్‌చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం ఎంపీపీ కన్నా బత్తుల కామేశ్వరరావు, మునిసిపల్ వైస్‌చైర్మన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, పిఠాపురం ఏరియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపల్లి బాబీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మొగలి బాబ్జి, ఆలయ కమిటీల మాజీ చైర్మన్లు బాలిపల్లి రాంబాబు, రెడ్డెం జనార్ధన్, తుమ్మల బాబు పాల్గొన్నారు.

పేద మహిళలకు కుట్టుమిషన్ల వితరణ

కాకినాడ రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇద్దరు పేదమహిళలకు జీవనోపాధి కోసం చేంజెస్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పుష్పకుమారి సహకారంతో సమకూర్చిన కుట్టుమిషన్లను, ఆరవ తరగతి చదువుతున్న పేద విద్యార్థికి ట్రస్ట్ ద్వారా సమకూర్చిన సైకిల్‌ను శుక్రవారం బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో ట్రస్ట్ అధ్యక్షుడు బాలకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాపారావు, రామ్‌చరణ్, భవానీ, సరోజ పాల్గొన్నారు.

కొత్త పరిశోధనల ఆవిష్కరణలతో ఉజ్వల భవిష్యత్

● మహిళా దినోత్సవంలో పాల్గొన్న వైస్ చాన్సలర్ ప్రసన్నశ్రీ



జ్యోతిప్రజ్వలన చేస్తున్న అక్నూ వైస్ చాన్సలర్ ప్రసన్నశ్రీ

సర్పవరంజంక్షన్, మార్చి7(ఆంధ్రజ్యోతి) : ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి పరిశోధనపై దృష్టి సారించి, కొత్త ఆవిష్కరణలు చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొనారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలో అక్నూ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్‌లో ప్రిన్సిపాల్ ఎస్.ప్రశాంతశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వీసీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ లక్ష్యసాధనకు కెరీర్‌ని ఒక ప్రణాళిక ప్రకారం ఎంచుకుని ముందుకెళ్లాలని సూచించారు. సమగ్ర అవగాహన ద్వారా సబ్జెక్టుపై పట్టుసాధించినప్పుడు మంచి ఫలితాలు సాధించగలుగుతారన్నారు. అక్నూలో మరింత సమర్థవంతంగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పీజీ సెంటర్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మహిళల హాస్టల్, అంతర్గత రహదారులు, మెన్స్ హాస్టల్ భవన నిర్మాణంపై సమీక్షించారు. అనంతరం అధ్యయన విభాగం వాణిజ్యం- నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక ఉత్సవం తలాష్ 2కె25 పోస్టర్‌ని వీసీ ప్రసన్న శ్రీ ఆవిష్కరించారు. ఫెస్ట్‌లో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్‌స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఉదయ్‌కుమార్, ఓఎన్‌జీసీ జీఎం సునీల్, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ రాధా మాధవి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కొల్లా కృష్ణమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

మహిళా సాధికారితతోనే దేశ ప్రగతి : ఎమ్మెల్సీ పద్మశ్రీ

కాకినాడసిటీ: మహిళా సాధికారితతోనే దేశ ప్రగతి సాధ్యమని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. స్థానిక గాంధీనగర్ పార్కు వద్ద శుక్రవారం 41వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. 12వ సర్కిల్‌లోని 40 మంది మహిళా పారి శుధ్య కార్మికులకు చీరలు బహూకరించి సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ సాధనలో పారిశుధ్య కార్మికుల సేవలు విశేషమైనవన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు వై.మాలకొండయ్య, రాష్ట్ర నాయకులు పైడా భావనప్రసాద్, దువ్వూరి సుబ్రహ్మణ్యం, ఆర్‌పీఐ నాయకుడు పిట్ల వరప్రసాద్‌లను సత్కరించారు.

ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి

పిఠాపురం: ఆర్థిక స్వాలంబన దిశగా మహిళలు ముందడుగు వేయాలని పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్ వి.రమాదేవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుభాషిణిలు సూచించారు. పిఠాపురం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు వేడుకలు నిర్వహించారు. హ్యాండీక్రాఫ్ట్స్, పవర్ పాయింట్ ప్రజంటేషన్, షటిల్, టెన్నికాయిట్ పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మద్యం, మాదక ద్రవ్యాలను నిషేధించాలి

మద్యం, మాదకద్రవ్యాలను నిషేధించినప్పుడే మహిళల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మద్యపాన వ్యతిరేక ప్రచారకమిటీ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా కన్వీనర్ ఎస్.సూర్యనారాయణ అన్నారు. పిఠాపురం పట్టణంలోని కత్తులగూడెంలో మద్యపాన వ్యతిరేక ప్రచారకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రామిక మహిళల దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రామిక మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ అడపా లక్ష్మీప్రకాష్, ప్రచారకమిటీ నాయకులు కరణం విశ్వనాథం, గీసాల తారకరామ్, పాస్టర్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీతోనే మహిళా సాధికారిత'

వైసీపీతోనే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ తెలిపారు. పిఠాపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, వైసీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళలపాత్ర కీలకం

కరప: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని యంగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు, నడకుదురు ఎంపీపీ స్కూల్ హెచ్ఎం వాకాడ వెంకటరమణ కొనియాడారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని పారిశుధ్య కార్మికురాలు రాజమ్మ, ఎండీఎం వర్కర్లు రామవమ్మ, జానకమ్మలను ఆయన ఘనంగా సత్కరించి మెమెంటోలను అందజేశారు. స్థానిక జనావళి వృద్ధాశ్రమంలోని పలువురు వృద్ధులకు పండ్లు పంపిణీచేశారు.సంస్థ ప్రధానకార్యదర్శి డీవీవీ బాపిరాజు, గౌరవాధ్యక్షుడు నరాల కృష్ణకుమార్, మహిళాకార్యదర్శి లీలా రమాదేవి, ఇందిరా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

పెద్దాపురం, మార్చి7(ఆంధ్రజ్యోతి): పెద్దాపురం పట్టణంలో ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్ఠింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

'జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి'



ప్రచారం నిర్వహిస్తున్న సమన్వయకర్త పీవీఎస్ఎన్ రాజు

పిఠాపురం రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం చిత్రాడ శివారులో 14వ తేదీన నిర్వహించే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని సభ పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎస్ఎస్ రాజు పిలుపునిచ్చారు. పిఠాపురం మండలం కుమారపురం, ఎఫ్‌కే పాలెం, కందరాడ, జల్లూరు, మల్లాం, విరవాడ, విరవ, మంగితుర్తి, కోలంక గ్రామాల్లో ఆయన శుక్రవారం విస్తృతంగా పర్యటించి జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో సమావేశమయ్యారు. ఆవిర్భావసభ కరపత్రాలు అందజేసి అందరూ సభకు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరప: ఈనెల 14న పిఠాపురంరూరల్ మండలం చిత్రాడలో జరిగే జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను వియవంతంచేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇన్‌చార్జ్ సయ్యద్ జిలాని, గాజువాక కార్పొరేటర్, కాకినాడరూరల్ అబ్జర్వర్ గోవిందరెడ్డిలు సూచించారు. కరపమండలం పెనుగుదురులో శుక్రవారం జనసేన మండలపార్టీ అధ్యక్షుడు బండారు మురళి అధ్యక్షతన జరిగిన ప్లీనరీ సన్నాహక సభలో వారు మాట్లాడారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించారన్నారు. జనసేన నాయకులు తుమ్మలపల్లి గోవిందరాజులు, రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచరరావు, జోకా తాతాజీ, గంటా నానిబాబు, దూడల నారాయుడు, అనుకుల రాంబాబు, ముద్రగడ రమేష్, పుణ్యమంతుల అన్నవరం, మారెళ్ల శివ పాల్గొన్నారు.

నవోదయలో ఉత్సాహంగా బాలసంసద్

పెద్దాపురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పీఎం జవహర్ నవోదయ విద్యాలయంలో బాల సంసద్(మాక్ పార్లమెంటు) కార్యక్రమాన్ని ఉత్సాహంగా శుక్రవారం నిర్వహించారు. పీఎం శ్రీపథకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కాటా రామకృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 68 మంది విద్యార్థులు పాల్గొన్నారు. భారత పార్లమెంటులో ఏవిధంగా పార్లమెంటు వ్యవహారాలు నిర్వహిస్తారో అదేవిధంగా పూర్తిస్థాయిలో స్పీకర్ నుంచి ఎంపీ వరకు పార్లమెంటుని తలపించేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. పదవీ ప్రమాణ స్వీకారాలు, కొత్త మంత్రులు పరిచయ కార్యక్రమంతోపాటు పలు కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.జగన్మోహన్, పీజీటీ గురుగుబెల్లి పాపారావు, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

లారీ బోల్తా: డ్రైవర్‌కు తీవ్రగాయాలు

సామర్లకోట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట-కాకినాడ ప్రధానరహదారిలో మాధవపట్నం జమునానగర్ కాలనీ సమీపాన కాకినాడ నుంచి వస్తున్న లోడ్‌లారీ ప్రమాదవశాత్తూ రోడ్డుమార్జిన్‌లోకి దిగిపోవడంతో బోల్తాపడింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో లారీ నడుపుతున్న కాకినాడకు చెందిన డ్రైవర్ అప్పారావు తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో ఎదురుగా ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదం కారణంగా సామర్లకోట-కాకినాడ రోడ్డులో ఇరువైపులా పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం నెలకొంది. ట్రాఫిక్‌ను పోలీసులు మాధవపట్నం ఆటోనగర్ నుంచి భారీ క్రేన్‌ను తీసుకువచ్చి బోల్తాపడిన లారీని పక్కకు చేర్చారు. గాయపడిన లారీ డ్రైవర్‌ను చికిత్సనిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జన ఔషధీలతో ఆరోగ్యం పదిలం

● ఎంపీ ఉదయ శ్రీనివాస్

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 7(ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతోపాటు ఆరోగ్యం పదిలంగా ఉండేందుకు జన ఔషధీ (జనరిక్) మందులు దోహదపడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయశ్రీనివాస్ పేర్కొన్నారు. జనఔషధీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జీజీహెచ్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. కార్యక్రమంలో జనరిక్ మందుల వినియోగాన్ని సూచించే బ్రోచర్లను అవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ రోగులు, నర్సింగ్ విద్యార్థులు. సిబ్బందికి జనరిక్ మందుల ప్రయోజనాలను వివరించారు. కొంత మంది వైద్యులు కొన్ని కార్పొరేట్ ఔషద కంపెనీలు ఇచ్చే లంచాలకు ఆశపడి ఆ ఖరీదైన ఔషదాలనే ప్రిస్క్రిప్షన్‌లో రాస్తారన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కేంద్ర ఆరోగ్య రంగం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషదాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణాం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రవేశపెట్టిందని దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ దుకాణాం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తుందని, అదే ఎస్సీ ఎస్టీలకు అయితే మరో రూ.2లక్షలు అదనంగా ఇస్తుందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న జనరిక్ మందుల దుకాణాం మరింత విస్తరించాలన్ని ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణాం ఏర్పాటు నిమిత్తం ఎంపీ ల్యాడ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ జీజీహెచ్ వైద్యులతోపాటు ప్రైవేటు వైద్యులు రోగులకు జనరిక్ మందులు రాయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. జె.నరసింహనాయక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఎస్.లావణ్యకుమారిలు జనరిక్ మందులపై ఉన్న అపోహలను తొలగిస్తూ స్పష్టంగా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌లు డా. ఎంపీఆర్ విఠల్, డా. పి.శ్రీనివాసన్, సీఎస్ ఆర్ఎంవో డా.ఎస్.రాజకుమారి, ఏఆర్ఎంవో డాక్టర్ వై.లావణ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్. సంధ్యారాణి, జనరిక్ దుకాణ నిర్వాహకుడు ఎస్. సూరిబాబు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

కరప, మార్చి 7(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం జరిగింది. గురజనాపల్లి ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.దివ్య శిబిరానికి హాజరై పలువురు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురికి ఉచితంగా మందులు అందజేశారు. హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ ఎం.రమేష్, ఎన్.ప్రసాద్‌కుమార్, వి.రామమోహన్, టి.శ్రీనివాస్, పీడీ కె.శ్రీనివాసరావు, యోగా ఇన్‌స్ట్రక్టర్ పి.లోవరాజు, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు

● ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

సామర్లకోట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు, స్వయం ఉపాధి పథకాలకు మరిన్ని రుణాలందించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పురష్కరించుకుని సామర్లకోట టీటీడీసీ ఆవరణలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ మహిళా సంఘాలు తాము తీసుకున్న ప్రభుత్వ రుణాలను తిరిగి చెల్లించడంలో నూరుశాతం ఫలితాలు ఉన్నందున అన్ని బ్యాంకులూ మహిళలకు రుణాలందించేందుకు ముందుకు రావడం శుభపరిణామమని ఎమ్మెల్యే చినరాజప్ప అభినందించారు. మహిళాసంఘాలకు 588 మహిళా సంఘాలకు మంజూరు చేసిన రూ.100కోట్ల రుణాలకు సంబంధించి నమూనా చెక్‌ను ఎమ్మెల్యే చినరాజప్ప మహిళా సంఘాలకు అందజేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలనచేసి ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. ఆయా మండలాలకు చెంది ఉత్తమ సేవలందించిన ఏపీఎంలను ఎమ్మెల్యే చినరాజప్ప, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉమా సంస్థ

సర్పవరం జంక్షన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమం, అభివృద్ధి, పునరావాసం, ఉపాధికి ఊతమిచ్చి ఆర్థిక స్వావలంభన కోసం వెలుగులు నింపుతున్న ఉమా మనో వికాస కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని అక్నూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. స్థానిక పీజీ క్యాంపస్ పర్యటనలో భాగంగా శుక్రవారం వాకలపూడిలో గల ఉమ మనో వికాస కేంద్రాన్ని సందర్శించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పి రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె నారాయణరెడ్డి, సత్యనారాయణ, ఎస్ ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి'

తాళ్లరేవు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు స్వామీ వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక కార్యకర్త ధూళిపూడి వెంకటరమణ అన్నారు. శుక్రవారం పి.మల్లవరం జిల్లాప్రజాపరిషత్ హైస్కూల్లో కాకినాడ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు స్వామీవివేకానంద జీవితచరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ బల్ల చిరంజీవి, దూళిపూడి వీరవెంకట సుబ్బారావు, దున్నా సుబ్రహ్మణ్యం, నేతల నాగార్జున పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో కలెక్టర్ సుడిగాలి పర్యటన



జీజీహెచ్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జీజీహెచ్‌లో కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు.. ఆయన నిర్మాణ దశలో ఉన్న 500 పడకల ఎంసిహెచ్ బ్లాక్, టీబీ వార్డు, తల్లి, బిడ్డ వార్డులను కలెక్టర్ షాన్‌మోహన్ ఆసుపత్రి అధికారులు, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందేవిధంగా అందుకు అనుగుణంగా అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన. పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించేంతవరకు అందుకు ప్రత్యామ్నాయ అవకాశాలపై ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు వచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఎస్.లావణ్యకుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. పి.శ్రీనివాసన్, సైకియాట్రీ వైద్య నిపుణుడు డాక్టర్ వి.వరప్రసాద్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై సమీక్ష

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 7 (ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపుల నివారణ అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల అధికారులతో డీఎంహెచ్‌వో డా. జె.నరసింహనాయక్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రీయ బాల ఆరోగ్య స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కె) లో భాగంగా ఆయన అధ్యక్షతన డీఎంహెచ్‌వో కార్యాలయంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఇటీవల కాలంలో లైంగిక వేధింపులు అధికమవుతున్నాయని ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారు తమ అభిప్రాయాలు, సమస్యలు పంచుకునే స్వేచ్ఛకల్పించాలన్నారు. పిల్లలను లైంగికంగా వేధిస్తే పోక్సోయాక్ట్ ద్వారా శిక్షలు విధించి కఠిన చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఐ.ప్రభాకర్, డీఎల్‌వో డా. ఆర్.రమేష్, డెమో ప్రసాదరాజు పాల్గొన్నారు.

విద్యార్థిని వైద్యానికి ఆర్థిక సాయం

సామర్లకోట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సామర్లకోటకు చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థిని నూతలపాటి లక్ష్మీ ఐశ్వర్యకు వైద్య ఖర్చుల నిమిత్తం సామర్లకోట పశువుల ఆసుపత్రి వీధికి చెందిన పాత ఇనుప సామగ్రి వ్యాపారి దన్నిన శ్రీనివాసరావు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈమేరకు విద్యార్థిని తల్లికి ఈ నగదును అందజేశారు.

డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఏకైక మార్గం: కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల నివారణకు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. జిల్లాస్థాయి నార్కోటిక్స్ కంట్రోల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగింది. డ్రగ్స్‌ను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతీ విద్యాసంస్థలో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి అన్నిప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్, ఔషధ నియంత్రాణాధికారులు సంయుక్తంగా మందుల షాపులను తనిఖీ చేయాలన్నారు. డ్రగ్స్ వినియోగం రవాణాపై నిఘాను పెంచాలన్నారు. ఫిర్యాదులు చేసేందుకు ఏర్పాటుచేసిన 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్‌టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు సైతం గంజాయి అక్రమ రవాణాపై అవగాహన కల్పించి, దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను తెలిపారు. జిల్లాలో గంజాయి పంటసాగు జరగడంలేదని స్థానికులు వాటిని రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. కళాశాలల్లో ఈగిల్ టీమ్‌లు, డ్రాప్‌బాక్సులను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కాకినాడ కమిషనర్ భావన, ఏఎస్పీ మానిష్, పాటిల్ దేవరాజ్, జిల్లా అధికారి వెంకట్రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నాగబాబు నామినేషన్‌లో మర్రెడ్డి

పిఠాపురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు నామినేషన్ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మర్రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అనంతరం నాగబాబుతో కలిసి మంగళగిరిలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.



నారా లోకేష్‌ను కలిసిన జనసేన నేత మర్రెడ్డి శ్రీనివాసరావు

వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీహోమం

అన్నవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ, సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. 11గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

వ్యవసాయాధికారులతో యనమల సమీక్ష

తుని రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయాధికారులతో టీడీపీ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తేటగుంట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీకి కోటి ఆరు లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. సబ్సిడీతో వీటిని ఈ నెలాఖరు నాటికి రైతులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీనియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతమనీడి అబ్బాయి, గాడి రాజబాబు, యనమల లక్ష్మణరావు, అరిగెల నర్సింహమూర్తి, కొయ్యా కేశవ్, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, సాధనాల నూకరాజు, వ్యవసాయాధికారులు అశోక్‌కుమార్, చంద్రశేఖర్, నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



రంపచోడవరం సభలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో సింహాచలం. పక్క చిత్రంలో అడ్డతీగలలో ఉత్తమ అంగన్‌వాడీలకు బహుమతులు అందిస్తున్న సీడీపీఓ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

రంపచోడవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవంలో ఆయనతో పాటు సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు చదువుపై దృష్టిసారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణిలు చంద్రిక, కల్యాణి, న్యాయవాది బి.పద్మావతి, అధ్యాపకులు రవికుమార్, వెంకటేష్, చక్రవర్తి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డతీగలలో మహిళా దినోత్సవం

అడ్డతీగల(ఆంధ్రజ్యోతి): అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో లక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. అనంతరం అడ్డతీగల ఐసీడీఎస్ పరిధిలో ఉత్తమ సేవలందించిన అంగన్‌వాడీలు 12 మందిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహశీల్దార్ సూర్యారావు సమాజంలో మహిళల పాత్రపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది పావని, సుందరి వీరాయమ్మ, స్వర్ణ కుమారి, యూడీసీ లక్ష్మీనారాయణ, కో-ఆర్డినేటర్ రవిరాజా, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెంలో కాలువ పూడికతీతలు



పూడికతీత పనులు చేస్తున్న కార్మికులు

మోతుగూడెం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మోతుగూడెంలో శుక్రవారం చింతూరు ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి జి.మోహన్, మోతుగూడెం సర్పంచ్ ఆకేటి సీత, టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు పర్యవేక్షణలో డ్రైనేజీల్లో పూడికలు తీస్తున్నారు. డ్రైనేజీలన్నీ మట్టితో కూరుకు పోవడంతో మురికినీరు డ్రైనేజీ నుంచి బయటకు వెళ్లకపోవడంతో గణేష్ టెంపుల్, గొల్ల వీధి, ఎస్టీకాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారు పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం నుంచి డ్రైనేజీల నుంచి పూడికతీత పనులు చేపట్టారు.

ఉపాధి పనులు పరిశీలించిన పీడీ

దేవీపట్నం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం అల్లూరి జిల్లా పీడీ ఎం.విద్యాసాగర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ ప్రగతిపై ఆయన సమీక్ష నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏప్రిల్ మొదటి నుంచి మొదలయ్యే ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే ప్రగతిని చూపించాలన్నారు. ఉపాధి హామీ పనులను అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించి, కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించి జిల్లాను ప్రగతి పథంలో నడపాలన్నారు. ముఖ్యంగా పొలాల్లో నీటికుంటలు ఎక్కువగా మంజూరు చేసి, త్వరగా నీటి కుంటలు తవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో లక్ష్మీనారాయణ, ఉపాధి సిబ్బంది ఉన్నారు.



ఉపాధి పనులను పరిశీలిస్తున్న పీడీ

బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం

• మహిళా దినోత్సవంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి



శంఖవరంలో 2కె రన్‌లో పాల్గొన్న మహిళా అధికారులు

శంఖవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మహిళలు, బాలికలకు హక్కులు, సమానత్వం సాధికారితే లక్ష్యంగా రాష్ట్రం ప్రభుత్వం పని చేస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో టీడీఆర్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జయహో మహిళ కార్యక్రమంలో భాగంగా 2కె రన్ నిర్వహించారు. మండలంలో బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. వైద్యులు రాజీవ్, ఆర్‌ఐ రేవతి, అరుణశ్రీ, జానకీలక్ష్మీ, పీవీ రజనీ, రమ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కోటనందూరు: మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ఎస్‌ఐ టి.రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోటనందూరు పోలీస్‌స్టేషన్‌లో 18 మంది మహిళా కానిస్టేబుల్స్‌ను ఘనంగా సన్మానించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీతత్వం పెంచుకుంటున్నారన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళల కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నా దృష్ట్యా సద్వినియోగపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ యువనేత వెలగా వెంకట కృష్ణారావు, పల్లా కిషోర్, జయరాం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: మహిళలలో సామాజంలో చైతన్యం పెరగాలని బీజేపీ కాకినాడ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రామ్‌కుమార్ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోళ్ల రాంబాబు, చైర్మన్ షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: అంతర్జాతీయ మహిళా మహిళా దినోత్సవం సందర్భంగా జగ్గంపేట శివారు భగత్‌సింగ్ నగర్ కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా సదస్సు శుక్రవారం నిర్వహించారు. పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు మల్లిక, సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం.దుర్గాప్రసాద్ ముఖ్యవక్తలుగా ప్రసంగించారు. పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు వీరలక్ష్మి, చిన్నారి, గంగా అధ్యక్షులుగా వ్యవహరించారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీమన్నారాయణ, గంటా బాలరాజు, ఝాన్సీ, శాంతి, రాజమ్మ వీరలక్ష్మి పాల్గొన్నారు.

తొండంగి: పెరుమాళ్లపురం డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మెహర్ ఆధ్వర్యంలో కళాశాల మహిళా అధ్యాపకులను సన్మానించారు. వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. కేజీబీవీ ఎస్‌వో రాజేశ్వరిని సన్మానించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ దివాకర్‌రావు, డాక్టర్ చంద్రకళ, స్వర్ణలత, సుస్మిత, టి. రాము పాల్గొన్నారు.

గండేపల్లి : ఎంపీడీవో నాతి బుజ్జి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సన్మానం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ స్త్రీ, పురుషులు సమన్వయంగా ముందుకెళితే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, ఈవో చంద్రరావు, సీడీపీవో పూర్ణిమ, ఏపీవో గంగా భవానీ, ఈవోపీఆర్డీ చంద్రశేఖర్, తరంగణి, శిరీష, ఈసీ రమేష్, ఎంపీటీసీలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: ధర్మవరం ప్రతిభా విద్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఎస్‌ఐ ఎస్.లక్ష్మీకాంతాన్ని విద్యాలయ కరస్పాండెంట్ దాసంశేషారావు సన్మానించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మహిళలు సమాజాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నారనివారికి సమానహక్కులు కల్పించడం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. విద్యాలయ సిబ్బంది నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

గాడిన పడుతున్న పనులు

ప్రత్తిపాడు, మార్చి7 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండలంలో గత వైసీపీ హయంలో నిలిచిపోయిన పనులు ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్నాయి. మండలంలోని గోకవరం-పెద్దిపాలెం, ఉత్తరకంచి- పెద్దిపాలెం, ప్రత్తిపాడు-రాయవరం, తదితర రహదారి పనులకు కూటమి ప్రభుత్వంలో రూ.4కోట్లు నిధులు మంజూరు కావడంతో ఇటీవల గోకవరం గ్రామం వద్ద ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

'హిందూధర్మ పరిరక్షణకు కృషి చేయాలి'

జగ్గంపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశ్వ హిందూధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో జరిగిన శ్రీదేవిభూదేవి సమేతవెంకటేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ ప్రతిష్ఠ మహోత్సవంలో కంబాల పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళాన్ని ప్రకటించారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గాల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్య, వైద్య, ఆర్థిక పరంగా వేలాది మందికి సహాయం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, రాయపాటి గోవిందు, దేశాల నరేష్, పసల గణేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, రైతులకు శిక్షణ

గండేపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని 13 గ్రామాల సర్పంచ్‌లు, అభ్యుదయ రైతులకు శుక్రవారం ప్రతీ గ్రామ పంచాయతీకి చేరువ కార్యక్రమంలో భాగంగా ఆచార్యా ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం వారు శిక్షణ నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ఏవిధంగా పరిశోధన, విస్తరణ ద్వారా చేయూతనిస్తుందో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.సీతారామశర్మ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎంపీపీ చలగళ్ల దొరబాబు, ఏవో సద్గురుమూర్తి పాల్గొన్నారు.

'ఆదిత్య'లో వర్క్‌షాప్

గండేపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కాలేజీలో రెండు రోజుల పాటు వ్యక్తిత్వ వికాసం, అధ్యయన నైపుణ్యాలుపై వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ జగన్మోహన్‌రావు హాజరై విద్యార్థులకు కమ్యునికేషన్ స్కిల్స్, స్వీయ విశ్వాసం, సమయ నిర్వాహణ, కెరీర్ ప్లానింగ్‌పై వివరించారు.

సూరంపాలెం ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ



సూరంపాలెం ప్రాజెక్ట్‌ను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): భూపతిపాలెం ప్రాజెక్టు నుంచి సూరంపాలెం ప్రాజెక్టుకు అనుసంధాన నీటి కాలువ మార్గాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం పరిశీలించారు. నీటి ఎద్దడితో వెలవెలబోయిన సూరం పాలెం ప్రాజెక్టును పరిశీలించారు. రిజర్వాయర్‌కు నీటిని రప్పించే సాధ్యాసాధ్యాలపై అధి కారులతో చర్చించారు. భూపతిపాలెం ప్రాజెక్టు నుంచి సూరంపాలెం ప్రాజెక్టుకు 18 కిలోమీటర్లు మాత్రమే దూరమని, సుమారు రూ.4కోట్లు వెచ్చిస్తే సూరంపాలెం రైతాంగానికి ఇబ్బందులు ఉండవ న్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ ఉన్న తాధికారులతో కలిసి కలెక్టర్‌కు వినతిప త్రం అందిస్తామన్నారు. భూపతిపాలెం ఫేజ్2 పూర్తి చేసుకోగలిగితే సూరంపాలెం రైతాంగానికి నీరు పుష్కలంగా అందుతుందన్నారు.

'మానసిక ఒత్తిడికి గురిచేయడం తగదు'



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

ఏలేశ్వరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అధికారులు కార్మికులను మానసిక ఒత్తిడికి గురిచే యడం తగదని ఎస్‌ఎం యూఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా అధ్యక్షు డు రమణరాజు నేతృత్వంలో స్థానికంగా ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఎస్‌ఎం యూఏ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆ ర్టీసీ అధికారులు డ్రైవర్లను, కండక్టర్లను అన్యాయంగా వేధిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. డ్రైవర్ రమణను, కాకినాడలో డ్రైవర్ అబ్బులును విరుద్ధంగా సస్పెండ్ చేశారన్నారు. ఆ డ్రైవర్లపై సస్పెన్షన్ ఎత్తివేసి తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే ఈ ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామన్నారు. ఆర్టీసీ డ్రైవర్ ఎస్వీ రమణకు మద్దతుగా మధ్యాహ్నం భోజన సమయంలో యూనియన్ సభ్యులు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు.

టీడీపీలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్ రూపాదేవి



యనమల సమక్షంలో టీడీపీలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్ రూపాదేవి

తుని రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): తుని మున్సిపల్ కౌన్సిలర్ రూపాదేవి టీడీపీలోకి చేరారు. పార్టీ పెద్దలతో శుక్రవారం తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చి పార్టీలో చేరారు. ఇది వరకే ఎమ్మెల్యే యనమల దివ్యను మర్యాదపూర్వకంగా కలిసిన రూపాదేవి టీడీపీకి మద్దతు పలికారు. ఆమెకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. యనమలను సత్కరించిన రూపాదేవి పవన్ దంపతులు యనమల నాయకత్వంలో పని చేసి పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పన్ని చేస్తామన్నా రు. టీడీపీ నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, సుర్ల లోవరాజు, దంతులూరి శ్రీనివాసరా జు, యనమల లక్ష్మణరావు, దొంతంశెట్టి మల్లిబాబు, నార్లరత్నాజీ, న ర్సింహమూర్తి, చిరంజీవిరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుని రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): తుని పట్టణంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ మరమ్మతుల్లో భాగంగా గొల్లపేట, దివనం వీధి, ప్రకాశమ్ స్ట్రీట్, ముస్లిం, చిన్న వీధి, ఉప్పరాగూడెం, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి మరోపోరు

వీఆర్.పురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, వీఆర్ పురం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. రేఖపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు ఆలోచించడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. పునరావాస కాలనీలు జూన్ నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈనెల 11 నుంచి సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి, నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు సున్నం రాజులు, నాయకులు జి.లక్ష్మణరావు, కె.సత్తిబాబు, పొడియం శ్రీరామూర్తి, తుర్రం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

రంపచోడవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు పి.టాన్యా డిమాండ్ చేశారు. శుక్రవారం మార్క్స్-ఎంగెల్స్ భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టాన్యా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మడకం జోగమ్మ మాట్లాడుతూ పీవోడబ్ల్యూ ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంలో ఈ సభలు ప్రత్యేకత సంతరించుకున్నాయన్నారు. ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని సంపూర్ణ మద్యపానం నిషేధం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యవర్గ సభ్యులు ఎస్.చిలకమ్మ, సర్పంచ్ పి.ఆదిలక్ష్మి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కె.దూలయ్య, కె.బాలురెడ్డి, ఐ.వి.రమణ, పి.అశోక్, ఎం.విజయమ్మ పాల్గొన్నారు.

జాతీయ భద్రతా వారోత్సవాలు

మోతుగూడెం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): డొంకరాయి జల విద్యుత్ కేంద్రంలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు ఈనెల 4 నుంచి 10 వరకు నిర్వహిస్తున్న సంగతి విదితమే. దీనిలో భాగంగా శుక్రవారం జల విద్యుత్ కేంద్రంలో ప్రతిజ్ఞ చేయించారు. డీఈ భాస్కరరావు, డిస్ట్రిబ్యూషన్ ఏడీఈ చంద్రమోహన్, జనరల్ ఏడీఈ బహుళసారి, ఏడీ సివిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

కూనవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని సీపీఎం నాయకుడు తెల్లం తమ్మయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌అండ్‌ఆర్ జాబితాలో కొంతమంది పేర్లు గల్లంతయ్యాయని, ఇళ్ల కొలతల్లోను నిర్వాసితులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ సమస్యలపై మండలంలో 11 నుంచి ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, మడకం నాగమణి తదితరులు ఉన్నారు.

సోమవారం నుంచి యధావిధిగా ఐటీడీఏ గ్రీవెన్స్

రంపచోడవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహిస్తామని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో యథావిధిగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఏలేశ్వరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. శుక్రవారం మండలంలోని పేరవరం, సిరిపురంల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధుల నుంచి సిరిపురంలో రూ.10లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణం, సీసీ రోడ్డు, డ్రైన్, పేరవరంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణానికి ఎంపీపీ బుజ్జి, స్థానిక నాయకులు కొబ్బరి కాయ కొట్టి శ్రీకారంచుట్టారు.

నాగబాబును కలిసిన తుమ్మలపల్లి

జగ్గంపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెగా బ్రదర్ నాగబాబు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా మంగళగిరి పార్టీ కార్యాలయంలో నాగబాబును జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్‌బాబు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వీరబాబు, మణికంఠ,బాబి సాయి ఉన్నారు.